31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 23 అక్టోబర్ 2025 పేజీలు : 8

### పోలీస్ అమరవీరులకు ఘనంగా

## నివాళులు అర్పించిన "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి



**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 22 :** పోలీస్ యొక్క సేవలు చాలా విశిష్టమైనవని వారి ద్వారానే సమాజంలో అన్ని వేళల్లో మతసామరస్యాన్ని సంరక్షిస్తూ శాంతిభద్రతలను నెలకొల్పుతూ సమాజ అభివృద్ధికి అన్ని వేళల్లో చేయూతనిస్తున్నారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడారు. అంతకుముందు వారు ప్రాంగణంలో గల పోలీసుల 2లో

### రైతుల సౌకర్యర్థమే

## కొనుగోలు కేంద్రాల ఏర్పాటు



- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 22 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులు సౌకర్యర్థమే కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసిందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం జగిత్యాల మండలంలోని చల్లగల్ వ్యవసాయ మార్కెట్లో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్. లతతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యం సేకరణ ఖర్చులు తగ్గించుకోవాలని, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి మద్దతు పొందాలన్నారు. 2లో

## తెలంగాణలో మరిన్ని పెట్టుబడులు పెట్టండి

- దిగ్గజ సంస్థ 'ఒరికా'కు మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానం
- ఆస్ట్రేలియాలో సీఈఓ సంజీవ్ గాంధీతో ప్రత్యేకంగా భేటీ



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ అక్టోబర్ 22 :** దేశంలోనేపారిశ్రామికాభివృద్ధిలో ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలుస్తున్న తెలంగాణలో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని ఆస్ట్రేలియా ప్రధాన కేంద్రంగా కార్యకలాపాలను నిర్వహిస్తున్న దిగ్గజ సంస్థ 'ఒరికా' ప్రతినిధులను మంత్రి శ్రీధర్ బాబు కోరారు. ఆ దేశ పర్యటనలో భాగంగా బుధవారం మెల్‌బోర్న్ లో పారిశ్రామిక పేలుడు పదార్థాల తయారీ, మైనింగ్,ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తదితరరంగాల్లో అంతర్జాతీయ అగ్రగామిగా ఉన్న ఆ సంస్థ సీఈఓ, ఎండీ సంజీవ్ గాంధీ, ఇతర ప్రతినిధులతో ఆయన ప్రత్యేకంగా భేటీ అయ్యారు.తెలంగాణలో 'ఒరికా' ప్రస్తుత కార్యకలాపాలు,భవిష్యత్తు విస్తరణ ప్రణాళికలపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు.'ఇన్నోవేషన్, టెక్నాలజీ హబ్‌లను ఏర్పాటు చేసేందుకు అంతర్జాతీయ దిగ్గజ సంస్థలు తెలంగాణ వైపు చూస్తున్నాయి. జీసీసీలు, పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్రం అత్యంత అనుకూలం. పారిశ్రామికాభివృద్ధిని ప్రోత్సహించే ప్రగతిశీల విధానాలు, ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు, ఎకో సిస్టమ్, స్థిరమైన ప్రభుత్వం, సమర్థవంతమైన నాయకత్వం అందుబాటులో ఉంది' అని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు కంపెనీ ప్రతినిధులకు వివరించారు. ఇండస్ట్రియల్ ఇన్నోవేషన్, సస్టెయినబిలిటీ, మాన్యుఫాక్చరింగ్, మైనింగ్ రంగాల్లో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కోసం తెలంగాణతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని ఆహ్వానించారు.'పరిశ్రమల ఏర్పాటుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న ప్రత్యేక చొరవ, అమలు చేస్తున్న ప్రోత్సాహకర, ప్రగతిశీల విధానాలు అభినందనీయం. ప్రస్తుతం హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న జీసీసీలో డిజిటల్ ఇంజనీరింగ్, ఆటోమేషన్, అడ్వాన్స్‌డ్ అనలిటిక్స్ తదితర రంగాల్లో 600 మంది హై స్కిల్డ్ నిపుణులకు ఉద్యోగాలు కల్పించాం. రాబోయే రోజుల్లో ఈ సంఖ్య మరింత పెరుగుతుంది. తెలంగాణలో కార్యకలాపాల విస్తరణ, వివిధ రంగాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నాం' అని ఒరికా సంస్థ సీఈఓ, ఎండీ సంజీవ్ గాంధీ తెలిపారు. 'ఆస్ బయోటెక్ 2025 ఇంటర్నేషన్ కాన్ఫరెన్స్'లో కీలకోపన్యాసం చేసేందుకు ఆస్ట్రేలియాకు విచ్చేసిన మంత్రి శ్రీధర్ బాబును కంపెనీ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు.

### కఠినమైన పాఠ్యాంశాలు

## నేర్పించేందుకు "బుధవారం బోధన"

- కలెక్టర్ పమేలా సత్పతి
- మధ్యాహ్న భోజనం నాణ్యత పరిశీలన



**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 22 :** విద్యార్థులకు కఠినమైన పాఠ్యాంశాలను నేర్పించేందుకు బుధవారం బోధన కార్యక్రమం ఉపకరిస్తుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.జిల్లావ్యాప్తంగా ప్రతి బుధవారం అన్ని పాఠశాలల్లో బుధవారం బోధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం బోధన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పర్యవేక్షించారు. మధ్యాహ్నం భోజనం నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. 9వ తరగతి విద్యార్థులతో పాఠాలు చదివించారు. ప్రతి విద్యార్థితో పాఠాన్ని చదివిస్తూ స్పష్టంగా అర్థవంతంగా చదివేందుకు మెళకువలు నేర్పారు. ప్రతి విద్యార్థి నోట్ బుక్ లో రైటింగ్ తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ బుధవారం బోధనలో ఏదైనా సబ్జెక్టులోని కఠినమైన పాఠాన్ని ఎంచుకొని చదవాలని అన్నారు. శ్రద్ధ అంకితభావంతో నేర్చుకోవాలని సూచించారు. బుధవారం బోధన కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్య ఇస్తూ కఠినమైన 2లో

### అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో

## ఘనంగా చెస్ ఎంపిక పోటీలు



**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 22 :** క్రీడలలో చేస్ క్రీడకు ప్రత్యేకత ఉన్నదని చెస్ ఆడేవారికి మేధస్సు చాలా పదునుగా ఉంటుందని మరియు విజయ అవకాశాలు చాలా ఉంటాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎస్ జి ఎఫ్ అండర్ 17 బాల బాలికల చెస్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ క్రీడకు ప్రపంచ వ్యాప్తంగా చాలా క్రేజ్ ఉన్నదని మరియు సృజనాత్మకతతో పాటు మేధస్సు పెరుగుతుందని అభిప్రాయ పడుతూ ప్రతి ఒక్కరు ఆడడాన్ని అలవాటుగా చేసుకోవాలని మరియు ఈ క్రీడలో పాల్గొనే.వారికి చాలా ఓపికతో పాటు సామర్థ్యం ఉండాలని గుర్తు చేశారు. ఈ క్రీడ ద్వారా విశ్వ ఖ్యాతిని పొందవచ్చని అందుకు ఉదాహరణ మన భారతదేశంలోని వివిధ చెస్ ప్లేయర్లు అని గుర్తు చేశారు ప్రతి ఒక్కరూ ప్రతి విద్యార్థి క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకొని వివిధ స్థాయిలలో నిర్వహింపబడేటటువంటి వివిధ పోటీలలో పాల్గొని క్రీడా స్ఫూర్తిని చాటాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2లో

## మాజీమంత్రి పరామర్శ



**చురకలు విలేకరి, రాయికల్, అక్టోబర్ 22 :** రాయికల్ పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త అనుమల్ల మల్లేశ్వర్ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మాజీమంత్రి జీవన్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి మృతి పట్ల వివరాలు అడిగి తెలుసుకుని ఓదార్చారు. వీరి వెంట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,నాయకులు బాపురపు నర్సయ్య,కొయ్యేడి మహిపాల్,వాసం దిలీప్,దాసరి గంగాధర్,బత్తిని భూమయ్య,ఏద్దండి దివాకర్,షంషీర్,మున్ను,గోపాల్,నరేష్,రాకేష్ నాయక్, ఆనందం,సాయి,కట్ల నర్సయ్య, మంద రమేష్, ఇంతియాజ్, నగేష్, తదితరులున్నారు.

## పత్రాలు సరిగ్గా లేని వాహనాలు సీజ్

**-భారీ మొత్తంలో జరిమానా విధించిన ఆర్టిఏ అధికారి : దేవి**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట అక్టోబర్ 22 :** ట్యాక్సీ కట్టని వాహనాలపై కొరడా జులిపించిన ఆర్టిఏ అధికారి. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో బుధవారం 5 వాహనాలను అదనపు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ దేవి సీజ్ చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. అందులో 2 హార్వెస్టర్లు, ఒక ట్రాక్టర్ ట్రాలీ, గూడ్స్ ఆటో, సెప్టిక్ ట్యాంక్ వాహనాలు ఉన్నాయి. సరైన ధ్రువీకరణ పత్రాలు లేకపోవడంతో భారీ జరిమానా విధించడం జరిగిందని పేర్కొన్నారు.

## రైతుల సౌకర్యర్థమే కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

**మొదటి పేజీ తరువాయి...** రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ డిఈ ప్రకాష్, సివిల్ సప్లయ్ ఈ జితేందర్, తహసీల్దార్ వరందన్, ఏఎంసి కార్యదర్శి శ్రీనివాస్ రావు, పిఏసిఎస్ చైర్మన్ మహిపాల్ రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్లు దామోదర్ రావు, నక్కల రాధ రవీందర్ రెడ్డి, నాయకులు రాములు, ఎల్లారెడ్డి, మహేష్, సందీప్ రావు,బాల ముకుందం, సుధాకర్ రావు, భూమయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కఠినమైన పాఠ్యాంశాలు నేర్పించేందుకు "బుధవారం బోధన"

**మొదటి పేజీ తరువాయి...**పాఠాల పట్ల దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.

**విద్యార్థులతో కలిసి భోజనం**

విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన కలెక్టర్ పిల్లలకు కొన్ని సూచనలు చేశారు. కూరలు ఎక్కువగా తినాలని, ఆకుకూరలు, గుడ్లు తప్పకుండా తీసుకోవాలని సూచించారు. ఏ ఆహార పదార్థాల్లో ఏ పోషకాలు ఉంటాయని విద్యార్థులను ప్రశ్నిస్తూ వారికి వివరించారు. పాఠశాలలో విద్యార్థులకు ఏవైనా అవసరాలు ఉంటే వెంటనే కల్పించాలని విద్యాధికారిని ఆదేశించారు. విద్యార్థులు చేతులు కడుక్కునే చోట నల్లాలు లేకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజేష్, ఎంఈఓ రవీందర్ పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ఘనంగా చెస్ ఎంపిక పోటీలు

**మొదటి పేజీ తరువాయి...**వారు సైతం విద్యార్థులకు అన్ని విధాలుగా ప్రోత్సాహం అందించడం చాలా గొప్ప విషయమని మరియు వారి క్రీడా సామర్థ్యాన్ని పెంపొందించడానికి ప్రత్యేకంగా ఒక విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయడం క్రీడాలోకానికి గొప్ప అవకాశం అని కొనియాడారు.ప్రారంభం సందర్భంగా వారు క్రీడాకారులను పరిచయం చేసుకొని ట్రైల్ గేమ్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా SGF కార్యదర్శి వేణుగోపాల్ గారు,PETల సంఘం మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ గారు, జీనియస్ ఎస్ అకాడమీ నిర్వాహకులు కొంకటి అనుప్ గారు, వివిధ పాఠశాలల ప్రతినిధులు,టీం మేనేజర్లు,పరిశీలకులు, ఆర్బిటర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల నుండి 5 వరకు క్రీడాకారులను ఎంపిక చేసి రేపు జగిత్యాలలో నిర్వహించబోయే జోనల్ స్థాయిలలో పాల్గొనేందుకు అర్హత సాధిస్తారని చెప్పారు.

## పోలీస్ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించిన "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి

**మొదటి పేజీ తరువాయి...** అమరవీణ స్తూపం వద్ద ఘనంగా పుష్పాంజలి ఘటించి వారి సేవలను స్మరించుకున్నారు.పోలీసుల వలన సమాజంలో అభివృద్ధి జరుగుతున్నదని మరియు ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవితాన్ని గడపగలుగుతారని వారు అభిప్రాయపడ్డారు. కార్యాలయాల రక్షణ,పర్యవేక్షణ, చట్టాన్ని అమలు చేయడం,శాంతిభద్రతలను సంరక్షించడం తదితర పనులన్నీ పోలీస్ శాఖ వారు చాలా గొప్పగా ఆదర్శనీయంగా నిర్వహిస్తూ సమాజానికి మార్గదర్శకులుగా ఉంటున్నారని కొనియాడారు.ప్రజలను మరియు వారి ఆస్తులను రక్షించడంలో పోలీసులు ప్రధాన పాత్ర పోషించడమే కాకుండా నేరాలను నియంత్రించడం వాటిని దర్యాప్తు చేయించడం విపత్తు సమయాలలో ప్రజలకు సాయం చేయడం, ట్రాఫిక్ సేవలను నిర్వర్తించడం,చట్టాన్ని అమలుపరచడమే కాకుండా శాంతిభద్రతల పట్ల ప్రత్యేక సమయానికి కేటాయిస్తూ సమాజాభివృద్ధికి అన్ని వేళల్లో అన్ని కోణాలలో సహాయపడుతున్న పోలీసువారికి ఒక సేవలో చాలా విశిష్టమైన చెప్పారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్ వారి యొక్క సేవలు చాలా ఉత్సాహపరుస్తాయని కొనియాడుతూ ప్రభుత్వం వారు సైతం అమరులైన పోలీసు కుటుంబాలకు అన్ని రకాలుగా చేయూతనివ్వడం చాలా స్ఫూర్తిదాయకమని వారు గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ అమూల్యమైన పోలీసు కుటుంబాలకు అండగా ఉండాలని మరియు వారి కుటుంబ సభ్యుల అభివృద్ధికి చేయూతనివ్వాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో పలువురు విఎన్ఆర్ ఫౌండేషన్ సభ్యులు వారి వెంట ఉన్నారు.

## రేపు ఉదయం స్వగ్రామానికి రానున్న ఆకుల శ్రీకాంత్ గౌడ్ మృత దేహం

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 22 :** మస్కట్ లోని ఒమాన్‌లో అనారోగ్యంతో మృతిచెందిన ఆకుల శ్రీకాంత్ గౌడ్ మృతదేహం రేపు ఉదయం స్వగ్రామం గొల్లపల్లి కి రానుంది.శ్రీకాంత్ గౌడ్ మృతి చెందిన మూడురోజుల్లోనే మృత దేహాన్ని గొల్లపల్లికు తీసుకు రావడానికి కోరుట్లపేట గ్రామానికి చెందిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృషి చేశారనీ తెలిసింది.బాధిత కుటుంభానికి ప్రభుత్వ ఫరంగా అండగా ఉంటామని ఆయన హామి ఇచ్చారు. పుట్టెడు దు:ఖంలో స్వచ్ఛందంగా సాయం చేస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు శ్రీకాంత్ గౌడ్ కుటుంభం కృతజ్ఞతలు తెలిపారు.గొల్లపల్లి





గ్రామానికి చెందిన యువకుడు ఆకుల శ్రీకాంత్ గౌడ్ ఈనెల 19న ఆదివారం మరణించిన వార్తను తెలుసుకున్న ఎం ఎల్ ఏ మేడిపల్లి సత్యంతక్షణమే స్పందించారు.సీఎం కార్యాలయానికి సమాచారం చేరవేసి ఎంబసీ అధికారులను అప్రమత్తం చేసారు. ఓమన్ అధికారులతో మాట్లాడి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయించి కేవలం మూడురోజుల్లోనే శ్రీకాంత్ మృతదేహాన్ని స్వస్థలానికి తెప్పించేలా చొరవ తీసుకున్నారు.ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృషితో గురువారం ఉదయం మూడుగంటలకు శ్రీకాంత్ గౌడ్ మృత దేహం ఒమన్ నుండి గొల్లపల్లికి చేరుకుంటుందనీ సమాచారం. ఆ కుటుంబ దీన పరిస్థితికి చలించిన ఎం ఎల్ ఎ మేడిపల్లి సత్యం ప్రభుత్వం ద్వారా సహాయ సహకారాలు అందించి అండగా ఉంటానని తెలిపారు.మృతి చెందిన ఆకుల శ్రీకాంత్ గౌడ్ మృత దేహాన్ని స్వగ్రామం గొల్లపల్లికి తీసుకు రావడానికి సత్వరమే స్పందించి మానవతను చాటుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు, తెలంగాణ ఎన్నారై సెల్ బాధ్యులు మంద బీంరెడ్డికి, కాంగ్రెస్ నాయకులకు, మృతుని కుటుంబ సబ్యులు,బంధు మిత్రులు ధన్యవాదాలు తెలిపారు.

## అంతర్గాంలో నవంబర్ 6న గోదావరి మహా హారతి

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 22 :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం గోలివాడ గోదావరి తీరాన నవంబర్ 6న గోదావరి మహా హారతి కార్యక్రమం నిర్వహించనున్నామని గోదావరి హారతి రాష్ట్ర కోకనవర్ క్యాథమ్ వెంకటరమణ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో గోదావరి హారతి ఉత్సవ కమిటీ సభ్యులతో కేతన్ వెంకటరమణ సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా క్యాతం వెంకటరమణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగా కార్తీకమాసంలో నిర్వహించే గోదావరి మహా హారతి కార్యక్రమం నవంబర్6వ తేదీన గురువారం సాయంత్రం 6 గంటలకు గోలివాడ గోదావరి తీరాన నిర్వహించుటకు సమావేశంలో నిర్ణయించడం జరిగిందని చెప్పారు. లోక కళ్యాణార్థం నిర్వహించే ఈ మహత్తర కార్యక్రమంలో 20 గ్రామాలకు సంబంధించిన భక్తులు అధిక సంఖ్యలో హాజరై గోదావరి మాత ఆశీస్సులు పొందగలరని కోరారు. అంతర్గాం మండల కేంద్రంలోని రామాలయ సమీపంలో జరిగిన సమావేశం లో హారతి ఉత్సవ సమితి



నాయకులు కంద లోకనాథం గారు, మాడ ప్రభాకర్ రెడ్డి, తమ్మన వేణి మల్లేశం,బాలసాని సత్యం, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## యాదవులు రాజకీయ శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోండి

**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ అక్టోబర్ 22 :** ఉమ్మడి జిల్లాలోని స్థానిక సంస్థల్లో పోటీ చేయాలనుకునే యాదవ కులస్తులకు మానకొండూరు మండలం ఖాదర్ గూడెం లోని ఫామ్ అరవింద ఫామ్ హౌస్‌లో రాజకీయ శిక్షణ శిబిరాన్ని అఖిల భారత యాదవ మహాసభ ఉమ్మడి జిల్లా కన్వీనర్ సౌగాని కొమురయ్య యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు యాదవ సంఘం నాయకులు తెలిపారు. మండలంలోని రామకృష్ణ కాలనీలో యాదవ సంఘం భవనంలో బుధవారం సమావేశం నిర్వహించారు.ఈనెల 24న శుక్రవారం ఉదయం 10 గంటలకు తరగతులు ప్రారంభం అవుతాయని



ఆశవాహ అభ్యర్థులు పాల్గొని ఎన్నికల్లో గెలిచేందుకు సమయత్తం కావాలన్నారు. రాజకీయ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యాదవ సంఘం మండల అధ్యక్షుడు ఆవుల మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంద వేణి ప్రసాద్ యాదవ్, బాబుర్ కుమార్, జంగా శ్రీనివాస్, తమనబోయిన నరసయ్య, పోలం అంజయ్య, ఆవుల అంజయ్య, హనుమంతు, వేల్పుల ఓదెలు, వేల్పుల భూపతి, గోపాల్, పోలం మల్లేష్, పోలం రాజయ్య, ఆవుల రమేష్, మారం సంపత్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# సంప్రదాయ రీతిలో కార్తీక మాసోత్సవాలు ప్రారంభం

## -హరిహర క్షేత్రంలో మిన్నంటిన భక్త్యావేశం



**రామ కిష్టయ్య సంగన భట్ల...**

ధర్మపురి క్షేత్రంలో కార్తీక మాసోత్సవ వేడుకలు శని వారం సంప్రదాయ రీతిలో ప్రారంభమైనాయి. కార్తీకమాసం అన్ని మాసములలో, అత్యంత పవిత్రమైనదిగా భావించ బడుతున్నది. 'న కార్తీక సమో మాస' అని అత్రి మహాముని వచనం. కార్తీక మాసంలో చేయదగిన పుణ్య కార్యక్రమాలలో నదీ స్నానం, ఉపవాసం, పురాణ పఠనం, శ్రవణం, దీపారాధనం, దీప దానం, తుల సిమాల ధారణం, సాలగ్రామ పూజ దైవ పూజ, వనభోజనం మున్నగునవి. వీటిలో విశేష పుణ్య ఫలాలను ఇచ్చేది కార్తీక స్నానం, జ్యోతిష శాస్త్ర ప్రకారం ప్రతి మాస నిర్ణయము మాసంలో పౌర్ణిమ రోజున వచ్చే నక్షత్రం ఆధారంగా చేయ బడుతుంది. చైత్ర పౌర్ణిమ రోజున చంద్ర సంచారము చిత్తా నక్షత్రమున అవుతుంది. కనుక ఆ మాసానికి చైత్ర మాసమని, విశాఖ నక్షత్రమందు సంచరించుట వలన వైశాఖ మాసమని, ఇలా పన్నెండు మాసాల పౌర్ణిమలలో చంద్రుని సంచారం ఆధారంగా పేర్లను నిర్ణయించారు. చంద్రుడు పూర్ణిమ రోజున కృత్తికా నక్షత్రములో సంచరించే మాసం కార్తీక మాసం. అంబా, దులా, నితం, అత్రయంతి, మేఘయంతి, వర్షయంతి, చూపుణికా అనే పేర్లతో పిలవబడే షట్కృత్తికలు కార్తీక మాసమునకు అధిపతులుగా చెప్పబ డ్డారు. కృత్తికా నక్షత్రము కృత్తికలకు అధిష్టానము, అగ్ని స్వరూప ము. అశ్విన్యాది 27 నక్షత్రము లు దేవతలకు ఇంద్రియములుగా చెప్పబడ్డాయి. 'నక్షత్రం' దేవమింద్రియం' అని కృతి. వాటిలో అతి ముఖ్యమైన తేజస్సును దేవతలకు అందించే నక్షత్రం కృత్తికా. అట్టి కృత్తికా నక్షత్రముతో కూడిన పౌర్ణిమాస్య కలిగిన ఈ మాసము కార్తీక మాసముగా, విశేష పుణ్య ఫలదముగా చెప్పుబడ్డది. చాంద్రమాన రీత్యా ఎనిమిదవ మాసమైన కార్తీకమునకు ఒక విశేష స్థానము కలదు. శరదృతువు ఉత్తర భాగములో వచ్చే కార్తీక మాసము నెలరోజులు పర్వ దినాలుగానే భావిస్తారు. కార్తీకమాస మందు చేయదగిన శుభకర్మలలో అత్యంత ప్రాధాన్యత కలిగినది. విశేష పుణ్య ఫలాలను ఇచ్చేదీ కార్తీక స్నానము, పవిత్ర తీర్థముల లోనే గాక తమతమ గృహము లందు కూడా సూర్యోదయాత్ పూర్వమే లేచి స్నాన, దీపారాధ నలను ఆచరించవచ్చు. దీప సంబంధంగా, రవి తులా రాశిలో సంచరించే కాలం అంటే కార్తీక మాసములో ప్రతిరోజు సాయంకాలం విష్ణు అర్పణ ముగా ఎవరైతే నూనెతో దీపము పెడతారో వారికి సకల శుభాలు కలుగుతాయని, దీపా వళి నుంచి ప్రతి దినము గృహమున దీపముంచటం ఒక ఆచారముగా అనాదినుంచి వస్తున్నది. భగవద్భక్తులు వారి వారి అభీష్టము మేరకు తులసీ, రుద్రాక్ష, స్పటికాదుల మాలల ను వారి వారి ఇష్టదైవముల చిహ్నముగా ధరించడం జరుగు తున్నది. రామాయణ కాలం నుండి భగద్భక్తులు తమ భక్తిని చాటే విధంగా మాల ధారణం చేయడం జరుగుతుండగా, విష్ణుభక్తులు తులసి, రుద్రాక్ష, స్పటిక మాలలను ధరిస్తారు. కార్తీక శుద్ధ విదియను యమ ద్వితీయా అంటారు. దక్షిణ దిశాధిపతి, మృత్యు లోకాధిపతియైన యముని సోదరియైన యమున తన సోదరునికి భోజనము పెట్టి ఆరాధించినది. అందువలన ఈ రోజుకు యమ ద్వితియా అని పేరు వచ్చింది. ఈ రోజు భోగినీ హస్త భోజనం గావించాలని ధర్మశాస్త్రము లందు తెలుప బడింది. కార్తీక శుద్ధ ఏకాదశి ఉత్థాన ఏకాదశి ప్రత్యేకత ననుసరించి, ఆషాడ శుద్ధ ఏకాదశి మొదలు కార్తీక శుద్ధ ద్వాదశి వరకు గల నాలుగు మాసములు చాతుర్మాస్య వ్రతముగా చెప్పబడుచున్నవి. మహావిష్ణువు ఆషాడశుద్ధ ఏకాదశి మొదలు కార్తీక శుద్ధ ఏకాదశి వరకు యోగనిద్రలో ఉండునని, తిరిగి కార్తీక శుద్ధ ఏకాదశి నాడు ఉత్థానము చెందును కావున దీనిని ఉత్తాన ఏకాదశి అని కూడా పిలుస్తారు. కార్తీక శుద్ధ పూర్ణిమా రోజున కృత్తికా దీపోత్సవమును ఆచ రించడం, ఉసిరి చెట్టుకు ప్రదక్షిణలు గావించి, దీపారాధన గావించుట అత్యంత పుణ్యప్రదం. కార్తీక కృష్ణ త్రయోదశీ రోజున యముని ప్రీతి కొరకు దీపదానము చేసిన అకాల మృత్యు భయము తొలగునని విశ్వాసం. కార్తీక కృష్ణ చతుర్దశి నాడు ఉదయము చంద్ర దర్శనమగు సమయమున అభ్యంగన స్నానము నువ్వుల నూనెతో చేసిన నరకబాధ తొలగునని చెప్పబడింది. కార్తీక అమావాస్య నాడు దారిద్ర్య నిర్మూలనముకు లక్ష్మీపూజ గావించుట శ్రేష్టం.. అమ్మవారిని శ్రీ సూక్తాది సూక్షములతో అర్చించి, నైవేద్యమును సమర్పించిన దారిద్ర్య నాశనమయి కలకాలం సుఖ, సౌభాగ్యములతో తుల తూగుతారన్నది. సాంప్రదా చారణ, ఇంతటి ప్రాధాన్యత కలిగిన కార్తీకమాస ఉత్సవాలు శనివారం ప్రారంభం అయినాయి.

**శ్రద్ధలతో కార్తీక స్నానాలు**

ధర్మపురి క్షేత్రంలో కార్తీక మాస ప్రారంభ పర్వదిన సందర్భంగా నదీ స్నానమాచరించేందుకు శనివారం అశేష భక్తులు క్షేత్రానికి తరలి వచ్చారు . వందలాది భక్తులు, యాత్రికులు, స్థానికులు ఉదయా త్పూర్వం నుండే పవిత్ర గోదావరి నదిలో మంగళ స్నానాలు ఆచరించారు. వేకువ జామునే ఆలయాల అర్చకులు వేద మంత్రాలతో, మంగళ వాద్యాలతో దేవస్థానం నుండి గోదావరికి వెళ్ళి, పవిత్ర నదీ జలాలను తెచ్చి, గ్రహణం అనంతర కార్యక్రమాలలో భాగంగా ఆలయాల్లో సంప్రోక్షణ గావించి, మూల విరాట్టులను అభిషేకించారు. ప్రధానాలయా లైన శ్రీయోగానంద, ఉగ్ర లక్ష్మీ సమేత నారసింహ, శ్రీ వేంకటేశ్వర, వేణుగోపాల, యమ ధర్మరాజ, ప్రసన్నాంజనేయ, శ్రీరామలింగేశ్వరాది ఆలయాలలో సూర్యోదయానికి పూర్వమే ప్రత్యేక అర్చనలు, పూజలు, అభిషేకాలు, నిత్య కళ్యాణాది కార్య క్రమాలను నిర్వహించగా, భక్తులు బారులు తీరి దైవ దర్శనాలు చేసుకున్నారు. శ్రీవేంకటేశ్వర, వేణుగోపాల ఆలయాల మధ్యగల వృక్షారోపణం గా వించిన ఉసిరిక మ్కెక్క చుట్టూ సాంప్రదాయ ప్రదక్షిణలు ఆచరించి, ఉసిరికలను దానం చేసుకుని, కార్తీక దామోదరునికి ప్రత్యేక పూజలో నరించారు. పవిత్ర గోదావరి నదీ జలాలలో దొప్పలలో వెలిగించిన కార్తీక దీపాలను వదిలి పెట్టారు. శ్రీరామలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక ప్రదక్షిణలను ఆచరించారు.

# నెల రోజుల వ్యవధిలోనే నవ దంపతుల ఆత్మహత్య

**చురకలు విలేకరి, ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 22 :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎర్దండి గ్రామానికి చెందిన సంతోష్ ఆదిలాబాద్ జిల్లాలో ఉరివేసుకొని మృతి చెందినట్లు కుటుంబ సభ్యులకు సమాచారం అందింది. ఒకే గ్రామం ఒకే సామాజిక వర్గానికి చెందిన గంగోత్రి (22) ని సంతోష్ (26) పరస్పరం ప్రేమించుకొని పెద్దలను ఒప్పించి పెళ్లి చేసుకున్నారు. అన్యోన్యంగా సాగుతున్న పక్షం రోజుల కాపురంలో దసరా పండగ రోజు గంగోత్రి తన తల్లి ఇంట్లో జరిగిన విందుకు గంగోత్రి భర్త సంతోష్‌తో కలిసి హాజరైంది.అయితే విందు భోజనంలో కారం లేదని సంతోష్ గంగోత్రిపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో భర్త అగ్రహంతో మనస్థాపన చెందిన గంగోత్రి అత్తారింటికి వచ్చిన తర్వాత ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ క్రమంలో గాఢంగా ప్రేమించిన సంతోష్ భార్య గంగోత్రి క్షణిక ఆవేశంలో తీసుకున్న నిర్ణయాన్ని జీర్ణించుకోక పోవడంతో పాటు మనస్థాపంతో ఇంటివద్దే ఉంటుండడంతో మనోవిచారాన్ని దూరం చేసేందుకు కొద్ది రోజుల కోసం ఆదిలాబాద్ జిల్లాలో ఉంటున్న సంతోష్ బంధువుల ఇంటికి పంపించారు. కాని సంతోష్ గంగోత్రి మరణాన్ని జీర్ణించుకోలేక ఆదిలాబాద్ లో ఉరి వేసుకుని చనిపోయినట్లు కుటుంబ సభ్యులకు సమాచారం అందింది. దీంతో ఒకరినొకరు గాఢంగా



ప్రేమించుకున్న పెద్దల అంగీకారంతో పెళ్లి చేసుకున్న నెల రోజులైనా గడవకముందే నవ దంపతులు అర్ధాంతరంగా తనువు చాలించడం అటు గంగోత్రి ఇటు సంతోష్ కుటుంబ సభ్యులలో విషాదాన్ని నింపింది.

## పోలీసు వ్యవస్థపై విద్యార్థులకు అవగాహన




**చురకలు విలేకరి,మల్లాపూర్,అక్టోబర్ 22 :** పోలీసుల విధులు, వారు ఉపయోగించే ఆయుధాలు, బాధ్యతల గురించి విద్యార్థి దశలోనే అవగాహన కల్పించడానికి పోలీస్ స్టేషన్ పట్ల అవగాహన విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఎస్సై కే. రాజు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు బుధవారం పోలీసు ఆయుధాలను ప్రదర్శించారు. విధి నిర్వహణలో వినియోగించే ఆయుధాలు, వాటి పనితీరు, సాంకేతిక సాధనాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలిసు సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా ఇసుక, మొరం తరలిస్తే చర్యలు తప్పవు



**చురకలు విలేకరి, మల్లాపూర్, అక్టోబర్ 22 :** ఇసుక, మొరం అనుమతులు లేకుంటే చర్యలు తప్పవని తహసీల్దార్ రమేష్ హెచ్చరించారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇసుకను తీసుకునేవారు తప్పని సరిగా ఎంపీడీవో తోపాటు సంబందిత అధికారుల అనుమతులు పొందాలన్నారు. ఇతర అవసరాలకు ఇసుకను అక్రమంగా రవాణా చేసినా నిల్వ చేసినా పోలీసులు, రెవెన్యూ శాఖ అధ్వర్యంలో తనిఖీ చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## వరి,మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ప్రారంభం



**చురకలు విలేకరి,గొల్లపల్లి, అక్టోబర్ 22 :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏఎంసీ చైర్మన్ భీమా సంతోష్ కోరారు. సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు గొల్లపల్లిలో గల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన వరి, మొక్కజొన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఏఎంసి చైర్మన్ భీమా సంతోష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో క్వింటాలు వరికి రూ.2389, మొక్కజొన్న కు రూ.2400 మద్దతు ధర లభిస్తుందని అన్నారు. రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజిరెడ్డి, ప్యాక్స్ సీఈఓ సుధాకర్, ఏఎంసీ సెక్రటరీ వరలక్ష్మి, డైరెక్టర్లు అత్తెన శివయ్య, తిరుపతి, మాజీ సర్పంచులు సత్యనారాయణ గౌడ్, అరవింద్ గౌడ్, ఉప సర్పంచ్ కొండ వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు, మార్కెట్ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిఖని పోలీస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**-సమాజాభివృద్ధికి,నేరా నియంత్రణకి యువత పోలీస్‌తో భాగస్వామ్యం కావాలి : పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ ఐపిఎస్**




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ అక్టోబర్ 22 :** అమరవీరుల వారోత్సవాల సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ఆదేశాల మేరకు గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి , రామగుండం సీఐ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ, పెద్దపల్లి డీసీపీ కరుణాకర్,ఏసీపీ గోదావరిఖని మడత.రమేష్‌తో కలిసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ...రక్తం అనేది జీవితాలను కాపాడడానికి ఎంతగానో ఉపయోగపడు తుందని అక్టోబర్ 21 పోలీసు వారోత్సవాల సందర్భంగా ప్రజల గురించి పోలీసు ఏ విధంగా పనిచేస్తుంది ఏ విధంగా ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తు కలిసి పనిచేస్తున్నారు అనేది ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుంది. ప్రాణాలు అరిప్పించిన వారి త్యాగాలను గుర్తు చేస్తూ రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పోలీసు తమ విధి నిర్వహణలో ప్రజల రక్షణతో పాటు ఎలాంటి అత్యవసర సమయంలోనైనా,పండగల సమయం లోనైనా ఎల్లవేళలా 24 గంటలు ప్రజల ధన మాన ప్రాణ రక్షణకై పోలీసులు విధులను నిర్వర్తిస్తారని దానితో పాటు ప్రజలకు అత్యవసర సమయంలో, ప్రమాద ఆపద సమయంలో ప్రాణాల రక్షణ కొరకు,తలసేమియా వ్యాధిగ్రస్తుల కు అవసరమైన రక్తం కోసం ఇలాంటి కార్యక్రమంలను ఏర్పాటు చేయడం జరుగుతుంది అని అన్నారు. భవిష్యత్తు లో ఇక్కడున్న చాలామంది యువత పోలీస్‌శాఖలో పనిచేయడానికి ఇష్టంతో ఆసక్తితో ప్రయత్నించే వారున్నారు. మీలాంటి యువతను ప్రోత్సహించ డానికి ఇలాంటి కార్యక్రమంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. యువత పోలీస్ తో కలిసి శాంతిభద్రత పరిరక్షణలో భాగస్వామ్యం అయ్యేలాగా అందరు కలిసి ఒక నిర్ణయం తీసుకోవాలని, అదేవిదంగా యువత ఎల్లప్పుడూ సమాజ శ్రేయస్సు, రక్షణ, నేరాల నియంత్రణ లో పోలీస్ కి సహకరిస్తూ సమాజాభివృద్ధికి బాధ్యతగా వ్యవహరించాలని పోలీస్ కమిషనర్ గారు అన్నారు.పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా కమీషనరేట్ పరిధిలో రక్తదాన శిబిరాలని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.పోలీస్ అమరవీరులను స్ఫూర్తిగా తీసుకొని యువత బాధ్యతగా వ్యవహారిస్తూ ముందుకు వచ్చి పోలీస్‌కి సహకరించాలని సూచించారు.ఈ రక్తదాన శిబిరంలో పెద్దపల్లి డిసిపి కరుణాకర్,గోదావరిఖని ఏసిపి రమేష్, సిఐలు ఇంద్రసేనారెడ్డి,రవీందర్,ఎస్ఐ రమేష్,రామగుండం ఎస్ఐ సంధ్యారాణి, పోలీస్ స్టేషన్ సిబ్బంది తో పాటు నగరానికి చెందిన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, యువకులు పెద్ద ఎత్తున రక్తదానం చేశారు. సేకరించిన రక్తాన్ని మంచిర్యాల జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా తల సేమియా వ్యాధిగ్రస్తులకు అందించనున్నారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ ఎస్సైలు రమేష్, అనూష, రామగుండం ఎస్సై సంధ్యారాణి అంతర్గం ఎస్ఐ వెంకట్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎల్లప్ప, జోన్ చైర్మన్ మల్లికార్జున్, రిజియాన్ చైర్మన్ రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వార్షికోత్సవ వేడుకలు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 22 :** కమాన్‌పూర్ క్రాస్ రోడ్డు వద్ద గల గ్యాస్ కార్యాలయంలో బుధవారం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చంద్ర ఇండెన్ గ్యాస్ కార్యాలయం ఏర్పాటు చేసి 16 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ముల్కల శారద ఓదెలు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. గత 16 సంవత్సరాలుగా తమకు సహకరిస్తున్న వినియోగదారులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముల్కల శారద ఓదెలు సిబ్బంది రంగం రాజు ఐతమ్ కుమార్ ముల్కల నవీన్ కర్నూల్ సురేష్ మోనారి మహేందర్ వీరగోని హరీష్ చిట్యాల రాజేందర్ కిరణ్ ఈసంపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 24న ఉచిత ఆపరేషన్‌లు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 22 :** లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు,లయన్స్ ఐ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శాశ్వత సభ్యులు లయన్ పూదరి దత్తాగౌడ్ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని ప్రముఖ ఆసుపత్రిలో కొన్ని రకాల వ్యాధులకు ఆపరేషన్లు ఉచితంగా అక్టోబర్ 22వ తేది శుక్రవారం రోజున చేపించడం జరుగుతుంది.అన్ని రకాల కంతులు/గడ్డలు,థైరాయిడ్ వాపు,రొమ్ము కంతులు, కడుపులో గడ్డ/కంతి,జీజం కుట్టు,హైడ్రోసీల్(బుడ్డ),కాళ్ళ నరాలు ఉబ్బుట వంటి వ్యాధులతో బాధపడేవారికి మాత్రమే ఉచిత ఆపరేషన్లు నిర్వహించడం జరుగుతుంది.వీరికి ఉచిత భోజనం,ఉచితంగా పరీక్షలు,ఆపరేషన్లు,మందులు కూడా ఇవ్వడం జరుగుతుంది.వెంట తీసుకరావాల్సినవి ఆధార్ కార్డ్ కలర్ జిరాక్స్,రేషన్ కార్డ్.వ్యాధి తీవ్రతను బట్టి రెండు మూడు రోజులు ఆసుపత్రిలో ఉంచుకోవడం జరుగుతుంది.వివరాలకు 9652664118 లో సంప్రదించగలరు.

## కరీంనగర్ జాగృతిలో మహిళల చేరిక



**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 22 :** కరీంనగర్ జాగృతి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా బ్యూటీ అసోసియేషన్ అధ్యక్షురాలు రూప తోపాటు పలువురు మహిళలు జాగృతి లో చేరడం జరిగింది భవిష్యత్తులో కవితక్క నాయకత్వంలో పనిచేస్తామని మహిళగా కవిత గారు ఈ సమాజానికి ఎంతగానో సేవ చేస్తున్నారని వారిని చూసి మాలాంటి వారందరము స్ఫూర్తి పొంది జాగృతి ద్వార ప్రజలకు సేవ చేయాలని ఆలోచనతో జాగృతిలో చేరడం జరిగిందని వారు అన్నారు. జాగృతిలో చేరిన వారందరికీ జాగృతి జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్,మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు అక్కం శివరాణి కండు వాలు కప్పి వారిని జాగృతిలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ కవితక్క జాగృతి సంస్థ ద్వారా చేసే పోరాటాలతో ఎంతో మంది మహిళలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తు న్నారని మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం డిల్లీలో జంతర్ మంతర్ దగ్గర దీక్షకు పూనుకొని కేంద్ర ప్రభుత్వంతో పోరాడి మహిళా రిజర్వేషన్ బిల్లు సాధించిన వారి దైర్యం మనందరికీ తెలిసిందే. దక్షిణ భారత దేశంలోనే అత్యంత శక్తివంతమైన మహిళగా జాగృతి అధ్యక్షురాలు కవిత ఉన్నారని, ఇప్పుడు ఉన్న రాజకీయలలో దక్షిణ భారతదేశం లో మహిళా నాయకత్వం లేదని మనకు కవితక్క రూపంలో ఆ లోటు తీరుతుం దని హరిప్రసాద్ అన్నారు.తెలంగాణలో జాగృతిని మరింత బలోపేతం చేయడం లో మహిళల పాత్ర కీలకమని కవితక్క ను ఆదర్శంగా తీసుకొని చాలామంది మహిళలు జాగృతిలో చేరడం కోసం ముందుకు వస్తున్నారని అలాంటి వారందరినీ జాగృతిలోని ఆహ్వానిస్తు న్నామని కవితక్క నాయకత్వంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల మీద ఈ ప్రభుత్వం మహిళలకు మహాలక్ష్మి పథకంలో 2500 ఇస్తా అని చెప్పి మోసం చేసిన విధానం మీద, అలాగే కళ్యాణలక్ష్మి క్రింద తులం బంగారం ఇవ్వకుండ మోసం చేసిందని, వృద్ధుల కు నాలుగు పింఛన్ ఇస్తానని ఎగనామం పెట్టింది.డ్వాక్రా సంఘాల కు వడ్డీ లేని రుణాల ఇవ్వడం లేదు, మహిళ విద్యార్థినిలకు స్కూటీ ఇస్తామని చెప్పి కూడ మోసం చేసిందని మహిళల ను ఈ ప్రభుత్వం మోసం చేస్తుందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో జాగృతి ఆటో సంఘం నాయకులు కోత్తురి రఘు,మహిళ నాయకురాలు విజయ,అనుష,కవిత,శ్రీమతి,జ్యోతి, అనిష, రమ్య తదితరులు పాల్గొన్నారు.

## బేతిగల్ మీదుగా బస్‌ను ప్రారంభించిన ప్రణవ్



**చురకలు విలేఖరి వీణవంక అక్టోబర్ 22 :** వీణవంక మండల పరిధిలోని బేతిగల్ గ్రామంలో హుజురాబాద్ బస్ డిపో పరిధిలోనీ జమ్మికుంట నుండి బేతిగల్,కేశవపట్నం మీదుగా కరీంనగర్ వెళ్ళే నూతన బస్ సర్వీస్‌ను హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..భారీగా హాజరైన బేతిగల్ గ్రామస్థులు.30 ఏళ్ల తర్వాత గ్రామానికి బస్ సౌకర్యం కల్పించడంతో బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్న గ్రామస్థులు.దీనికి కృషి చేసిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,మంత్రులకు,హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్‌కు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపిన తెలిపారు. ఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు వెళ్తూ అనంత లోకాలకు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 22 :** కోనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన దొబ్బల మరియమ్మ ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్పూర్ గ్రామంలో బంధువులు చనిపోగా అంత్యక్రియలకు వెళ్తూ ఎల్లారెడ్డిపేట మండలం అక్కపల్లి శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయం మూలమలుపు వద్ద రహదారిలో ద్విచక్ర వాహనం అదుపుతప్పడంతో కిందపడి తలకు తీవ్ర గాయాలు కావడంతో వెంటనే ఆసుపత్రికి తరలించగా మరియమ్మ మృతిచెందింది.

## కార్తీకమాసంలో నిత్య భజన

**-శ్రీ శీలేశ్వర సిద్దేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసంలో నిత్య భజన**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 22 :** మంథని పట్టణంలోని శ్రీ శీలేశ్వర సిద్దేశ్వర స్వామి దేవాలయంలో పవిత్రమైన కార్తీక మాసం పురస్కరించుకొని నెల రోజులపాటు భజన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.ఈ నెల 22 నుండి నవంబర్ 20వ తేదీ వరకు నిర్వహించనున్న భజన కార్యక్రమంలో స్థానిక అన్ని వాడలకు చెందిన భజన పరులతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.కార్తీక మాసంలో నెల రోజులు రాత్రి 7.30 గంటల నుండి 9 గంటల వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని ఆలయ నిర్వాహకులు లోకే మనోహర్,లోకే శరత్,భజన నిర్వహణ కమిటీ సభ్యులు శ్రీరంభట్ల నరహరి,నల్లగొండ శ్రీనివాస్, అవధానుల శ్రీనివాస్,కొంజర్ల విష్ణుదాస్, ఆలయ అర్చకులు దాహగం రమేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని వారు కోరారు.

# జిఎస్‌టి తగ్గింపుతో అన్ని వర్గాలకు మేలు

**-బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 22 :** మోడీ సర్కార్ తీసుకున్న జీఎస్టీ పన్నుల తగ్గింపుతో సబ్బులు పేస్టుల నుండి సిమెంట్ దాక టీవీల నుండి మోటార్ సైకిళ్ళు , కార్లు, ట్రాక్టర్‌లు,వరి కోత మిషన్ల ధరలు తగ్గి అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి తెలిపారు..బిజెపి చొప్పదండి పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు పలు వ్యాపార వాణిజ్య సంస్థలను సందర్శించి జీఎస్టీ అమలు తీరు తెన్నులను పరిశీలించారు. ఈ సందర్భంగా దుకాణాల నిర్వాహకులు జీఎస్టీ తగ్గింపుతో ప్రజలు దుకాణాలను సందర్శించడం పెరిగిందని, అమ్మకాలు మునుపటితో పోలిస్తే పెరిగాయని ధరలు తగ్గడంతో వినియోగదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలియ జేశారు.ఒక్కో సిమెంట్ బస్తా పై 20 నుంచి 30 రూపాయలు తగ్గినట్టు చాకుంటకు చెందిన సిమెంట్ వినియోగదారుడు ఏముండ మల్లేశం 150 సీసీ స్కూటర్ కొనుగోలు పై జి ఏస్‌టి తగ్గింపుతో పదివేల రూపాయలు తగ్గిందని నూతన స్కూటర్ కొనుగోలు చేస్తున్న అనుమాండ్ల చంద్రమౌళి... నిత్యావసర సరకులపై నెలకు ఐదు వందల నుండి నుండి వేయి రూపాయలు ఆదా అవుతున్నాయని కిరాణా వినియోగ దారుడు హరి ప్రసాద్‌లు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిఎస్టి తగ్గింపుతో లబ్ధి పొందుతున్న విని యోగదారులకు బిజెపి నాయకులు మిఠాయి తినిపించి శాలువా కప్పి సన్మానించారు. జీఎస్‌టి లాభాలు ప్రజలకు అందిస్తున్నందుకు దుకాణాల నిర్వాహకులను సింగిరెడ్డి కృష్ణారెడ్డి అభినందించారు. జి ఏస్ టి చట్టాలు కఠినంగా ఉన్నందున జి ఏస్ టి లాభాలు ప్రజలకు ఖచ్చితంగా అందించ వలసిన బాధ్యత వ్యాపారులు తీసుకోవాలని ఈ సందర్భంగా సింగిరెడ్డి కృష్ణారెడ్డి వాణిజ్య సంస్థలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్లాపూర్ ఎంపీటీసీ బత్తుల లక్ష్మీనారాయణ, బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, బిజెపి చొప్పదండి రూరల్ శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్, గుండేటి శివ,జిట్ట కుమార్,తాడూరి రామకృష్ణ, గుండె వెంకటేష్ ,అర్థవెల్లి శ్రీను,స్వర్గం కళ్యాణ్, గుజ్జేటి శ్రీకాంత్, పెద్ది సాగర్, బొడిగె శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

### పోలీస్ అమరవీరుల సంస్మరణ

## వారోత్సవాలలో భాగంగా పోటీల ప్రకటన

**-పోలీసు కమీషనర్ గౌష్ ఆలం**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 22 :** పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా ప్రజలను భాగస్వామ్యం చేసేందుకుగాను మరిన్ని పోటీలను నిర్వహించనున్నట్లు పోలీస్ కమీషనర్ తెలిపారు.

**విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలు:**

(అక్టోబర్ 22 నుండి అక్టోబర్ 28వ తేదీ వరకు) అన్ని రకాల విద్యార్థులందరికీ ఆన్‌లైన్ ద్వారా వ్యాసరచన పోటీలు నిర్వహించబడుతున్నాయి.

**అంశం :** "డ్రగ్స్ నిర్వహణ: నివారణలో పోలీసుల పాత్ర మరియు విద్యార్థులు డ్రగ్స్ నుండి ఎలా దూరం గా ఉండగలరు". పోటీలు తెలుగు,ఉర్దూ మరియు ఇంగ్లీష్ మూడు భాషల్లో నిర్వహించబడతాయి. విద్యార్థులు రాసిన వ్యాసాలను అక్టోబర్ 28వ తేదీ వరకు ఈ క్రింది ఆన్‌లైన్ లింక్‌లో అప్‌లోడ్ చేసుకోవచ్చు. ప్రతి భాష నుండి కమీషనరేట్ లెవెల్ టాప్ ముగ్గురిని ఎంపిక చేసి బహుమతులు అందజేయబడును. షార్ట్ ఫిల్మ్ పోటీలు మరియు ఫోటోగ్రఫీ కాంపిటేషన్ (పోలీసులకు సంబంధించినవి): ప్రజలందరికీ పోలీసులకు సంబంధించిన అంశాలపై షార్ట్ ఫిల్మ్ పోటీలు మరియు ఇటీవల తీసిన పోలీసులకు సంబంధించిన ఫోటోగ్రఫీ కాంపిటేషన్ కూడా నిర్వహించ బడుతుంది. పోటీదారులు తమ షార్ట్ ఫిల్మ్ మరియు ఫోటోలను ఈ రోజు (అక్టోబర్ 22 నుండి అక్టోబర్ 28వ తేదీ వరకు) కమీషనరేట్ లోని పోలీస్ కమీషనర్ కార్యాలయంలో గల ఐటీ కోర్ కార్యాలయం నందు అందజేయ వచ్చు. ఈ పోటీలలో కూడా కమీషనరేట్ లెవెల్ టాప్ ముగ్గురిని ఎంపిక చేసి బహుమతులు అందజేయబడును. పోలీస్ అమరవీరుల వారోత్సవాలను విజయవంతం చేయడానికి ప్రజలు, విద్యార్థులు ఈ పోటీలలో ఉత్సాహంగా పాల్గొనాలని పోలీస్ కమీషనర్ కోరారు.

## పోలీసులకు వ్యాసరచన పోటీలు



**-పోలీసు కమీషనర్ గౌష్ ఆలం**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 22 :** కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో బుధవారం నాడు పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా కమీషనరేట్ లోని పోలీసు అధికారులు మరియు సిబ్బందికి రెండు కేటగిరీలలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలోని అస్త్ర కన్వెన్షన్ హాలు నందు జరిగిన ఈ పోటీలలో పోలీస్ కానిస్టేబుల్ నుండి ఏఎస్సై వరకు గల సిబ్బందికి "పనిప్రదేశంలో లింగ వివక్ష" అనే అంశంపై, ఎస్సై మరియు ఆపై స్థాయి అధికారులకు "నేల స్థాయిలో పోలీసింగ్ బలోపేతం చేయడం" అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కమీషనరేట్‌కు చెందిన అన్ని పోలీసు స్టేషన్లు మరియు విభాగాల నుండి మొత్తం 117 మంది పోలీసులు ఈ పోటీలో పాల్గొన్నారు.

## జి.ఎం వర్క్ షాప్స్ పర్యటన




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 22 :** సింగరేణి సంస్థ కార్పొరేట్ వర్క్ షాప్స్ అండ్ ఎనర్జీ మేనేజ్మెంట్ విభాగం జనరల్ మేనేజర్ కె.శ్రీనివాసులు బుధవారం రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో పర్యటించారు. నూతనంగా వర్క్ షాప్స్ అండ్ ఎనర్జీ మేనేజ్మెంట్ విభాగం జనరల్ మేనేజర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత మొదటిసారిగా ఏరియాలో పర్యటించిన సందర్భంగా జి.యం. కార్యాలయం నందు అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వర రావు,రామగుండం-3ఏరియాఇంచార్జ్ జనరల్‌మేనేజర్‌సి. హెచ్.వెంకటరమణ,ఎ ారిని శాలువాతో సత్కరించి,మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు .అనంతరం వారు స్థానిక 132 కె.వి. సబ్ స్టేషన్‌ను సందర్శించి, పరిశీలిం చారు. కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్లు వై.వి.శేఖర్ బాబు, కె.యాదయ్య, ఎస్వోటుజిఎంలు ఎం.రామ్మోహన్, బండి సత్య నారాయణ,పర్యావరణ అధికారి రాజారెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బిహార్ ఎన్నికలకు వెళ్లేందుకు ఎంఐఎం నేతల సమావేశం



**కరీంనగర్, అక్టోబర్ 22 :** బీహార్ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో కరీంనగర్ ఎంఐఎం నేతలు ఎన్నికల ప్రచారానికి వెళ్లేందుకు బుధవారం ఎంఐఎం పార్టీ కార్యాలయం దారుస్సలాంలో ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గులాం అహ్మద్‌హుస్సేన్ మాట్లాడుతూ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు బీహార్ లోని కిషన్ గంజ్ జిల్లాలోని ఆమూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో పోటీ చేస్తున్న ఎంఐఎం పార్టీ బిహార్ రాష్ట్ర అధ్యక్షుడు అక్తరుల్ ఇమాన్ తరపున ప్రచారం చేసేందుకు ఈనెల 25న కరీంనగర్ ఎంఐఎం పార్టీ మాజీ కార్పొరేటర్లు,ఉమ్మడి జిల్లాకు చెందిన నాయకులతో, నగర డివిజన్ కమిటీ అధ్యక్షులతో కలిసి టీంగా తరలి వెళు తున్నామని చెప్పారు. ఈకార్యక్రమంలో ఎంఐఎం జాయింట్ సెక్రటరీ ఆతిన కోశాధికారి ఇబ్రహీం,మాజీ కార్పొరేటర్ షర్ఫుద్దీన్,నాయకులు అజర్ దబీర్, వాజిద్,జమ్మూ,సాజిద్,అంజద్,అన్నేమల్ల సురేశ్,సలీం,సమీ తదితరులుపాల్గొన్నారు.

## జిల్లా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్)గా గరిమ అగర్వాల్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట అక్టోబర్ 22 :** రాజన్న సిరిసిల్ల జిల్లా అడిషనల్ కలెక్టర్( లోకల్ బాడీస్) గా గరిమా అగర్వాల్ నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## మహిళలను వేధిస్తే షీ టీంకు సమాచారం ఇవ్వండి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 22 :** రామగుండం సి.పి ఆదేశాల మేరకు, షీ టీమ్ ఇంచార్జి ఎస్సై లావణ్య ఆధ్వర్యంలో సుల్తానాబాద్ లోని జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ఎవరైనా చెడు గా మాట్లాడిన, ప్రవర్తించిన తల్లిదండ్రులకు చెప్పాలని, మరియు వాటి నుంచి ఎలా బయటపడటం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మౌనిక, మరియు ,హెడ్ మాస్టర్ రత్నాకర్ ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ పట్టణ బాట

## -విద్యుత్ ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం



**చురకలు విలేకరి, జగిత్యాల, అక్టోబర్ 22 :** విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ వారోత్సవాల భాగంగా విద్యుత్ ప్రమాదాలపై అవగాహన విద్యుత్ పట్టణ బాట కార్యక్రమం నిర్వహించారు.జిల్లా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం విద్యుత్ వారోత్సవాల సందర్భంగా విద్యుత్ పట్టణ బాట కార్యక్రమంలో భాగంగా స్థానిక తహసీల్ చౌరస్తా వద్ద విద్యుత్ వినియోదారులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా విద్యుత్ అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా ఇనుప వైర్లు పై బట్టలు గాని ఇతరత్రా ఆరబెట్టుకోకూడదని అలా చేయడంవల్ల విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అందుకాను ప్లాస్టిక్ తో కూడిన వైర్లను ఏర్పాటు చేసుకొని బట్టలు గాని ఆరబెట్టుకోవాలని కోరారు. విద్యుత్ ప్రమాదాలు గానీ ఇతరత్రా ప్రమాదంలో జరిగిన వెంటనే విద్యుత్ అధికారులకు,లైన్మెన్లకు సమాచారం ఇవ్వాలని కోరారు.విద్యుత్ అధికారులు 24/7 అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏడిఈ జవహర్ లాల్,నాయక్ రాంజీ, ఏఈ. సతీష్, అనూష, ప్రకాష్. ఉదయ్, శ్రీనివాస్, ప్రసాద్. మాజీ కౌన్సిలర్ ఏసిఎస్. రాజు, మాజీ అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ యం.డి. సమియోద్దీన్, విద్యుత్ వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

## -వివరాలు వెల్లడించిన జగిత్యాల డిఎస్సీ రఘుచందర్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 22 :** జగిత్యాల జిల్లాతో పాటు నిజామాబాద్, మంచిర్యాల, ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలో దొంగతనాలకు పాల్పడిన అంతర్ రాష్ట్ర దొంగల ముఠాను అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు జగిత్యాల డిఎస్పీ కఘుచందర్ తెలిపారు. బుధవారం జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహారాష్ట్రకు చెందిన నలుగురు ముఠాగా ఏర్పడి తాళం వేసిన ఇండ్లను లక్ష్యంగా చేసుకొని దొంగతనాలకు పాల్పడ్డారని, నలుగురు నిందితుల్లో ఓ మైనర్ బాలుడు ఉన్నట్లు తెలిపారు. నిందితుల వద్ద నుండి 24.5 గ్రాముల బంగారం, రూ.19 వేల నగదు, ఓ కారు, సెల్ఫోన్లు స్వాధీనం చేసుకొని వారిని రిమాండుకు తరలించామని తెలిపారు. ఈ ముఠాలో మరికొందరు నిందితులు ఉన్నారని వారిని త్వరలోనే పట్టుకుంటామన్నారు. ఈ సమావేశంలో జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్, ఎస్ఐ సధాకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



**చురకలు విలేకరి, ధర్మపురి, అక్టోబర్ 22 :** ధర్మపురి మండలంలోని నేరెళ్ల గ్రామానికి చెందిన కాసారపు పుష్ప(50) బుధవారం సాయంత్రం రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. గ్రామస్తుల కథనం ప్రకారం పత్తి పొలంలో పనులకు వెళ్లి ఇంటికి సమీప బంధువైన సంతోష్ ద్విచక్ర వాహనంపై పుష్ప,అదే గ్రామానికి గౌరమ్మలు వస్తుండగా ఎదురుగా వచ్చిన గేదె ఢీ కొట్టడంతో బైక్ పై నుండి కింద పడిన పుష్ప అక్కడికక్కడే మృతి చెందింది.

# ఎమ్మెల్యేను కలిసిన ఏవో



**చురకలు విలేకరి, బీర్పూర్, అక్టోబర్ 22 :** బీర్పూర్ ముండల వ్యవసాయాధికారిగా బాధ్యతలు స్వీకరించిన తిరుపతి బుధవారం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఏవో తిరుపతి ఎమ్మెల్యే డా.సంజయ్కు మొక్కను అందించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గోదావరి హారతి ప్రారంభం



## -గోదావరికి దొప్పలలో దీపాల సమర్పణ

**రామ కిష్టయ్య సంగన భట్ల**

కార్తీకమాసం సందర్భంగా గోదావరి హారతిలో బాగంగా ప్రారంభ దినమైన బుధ వారం దేవస్థానం ఏ సీ, ఈ ఓ సంకటాల శ్రీనివాస్, జక్కు రవీందర్ నేతృత్వం లోని ధర్మ కర్తలు దర్శకత్వంలో,స్థానిక శారదా మహిళా మండలి సభ్యులు , వాసవి మహిళా మండలి సభ్యులు, తిరుమల సేవా గ్రూప్ కరీంనగర్ సభ్యులు,శ్రీవల్లి సేవ గ్రూప్ పెద్దపెల్లి ,దేవస్థానం అర్చకులు, సిబ్బంది భక్తులు,శ్రీలక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం నుండి మేళతాళాలతో , హరినామ సంకీర్తనలతో గోదావరి నదివరకు వచ్చి విశేష పూజలు చేశారు. పుణ్యాహ వాచనం, కలశ గణపతి విష్వక్సేన పూజ, గోదావరి మాత అర్చన, షోడశోపచార పూజలు, మంత్ర పుష్పం ఆదిగా విశేష పూజలు గావించిన అనంతరం గోదావరి నదికి హారతులు సమర్పించి,నదిలో దీపాలు సమర్పించారు.కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు జక్కు రవీందర్,ధర్మకర్తల మండలి సభ్యులు ఎదులాపురం మహేందర్,బొల్లారం పోచయ్య , స్తంభంకాడి గణేష్,గుడ్ల రవీందర్ , రాపర్తి సాయికిరణ్,వేదపండితులు పాలెపు ప్రవీణ్ కుమార్,ఉప ప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసా చార్యులు, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసా చార్యులు,అర్చకులు నంబి నరసింహ మూర్తి చిలకముక్కు అశ్విన్ కుమార్ , నంబి అరుణ్కుమార్,అభిషేకం పురోహితులు బొజ్జ సంతోష్కుమార్ సంపత్ కుమార్,రాజగోపాల్ మరియు అర్చకులు,సిబ్బంది మహిళలు పాల్గొన్నారు .

# జిల్లాస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక



**చురకలు ప్రతినిధి కమాన్పూర్ అక్టోబర్ 22 :** పెద్దపల్లి జిల్లాస్థాయి క్రికెట్ సెలక్షన్స్ అండర్ 14 మరియు అండర్ 17 బాలబాలికల ఎంపిక పోటీలు సెంటినరీకాలనీలోని జేఎన్టీయూ కాలేజ్ క్రీడా మైదానం నందు పోటీలు నిర్వహించబడ్డాయి ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ట్రినిటీ విద్యార్థులు శ్రీ నిత్య ,మిథాలీ లు,శ్రీ చైతన్య స్కూల్ కి చెందిన జంగిలి మనస్వి పెద్దపల్లి జిల్లా జట్టుకి ఎంపిక కావడం జరిగింది.పెద్దపల్లి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ కనుకుంట్ల లక్ష్మణ్,కొమురోజు శ్రీనివాస్,జేఎన్టీయూ ఫిజికల్ డైరెక్టర్ కృష్ణారెడ్డి,కోచ్ సుదేష్,జావిద్, సోమశేఖర్, శ్రీనివాస్, కిషోర్ సింగ్ ,షఫీ పాల్గొన్నారు.

# నాలుగు ట్రాక్టర్లను పట్టివేత

## -ఎస్ఐ ఆవుల తిరుపతి




**చురకలు విలేఖరి వీణవంక అక్టోబర్ 22 :** వీణవంక మండల పరిధిలోని కోర్కల్ మానేరు వాగు నుంచి ఏలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను బుధవారం పట్టుకున్నట్లు వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు.ట్రాక్టర్లను స్టేషన్ కు తరలించి ట్రాక్టర్ యజమానులు పై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై ఆవుల తిరుపతి హెచ్చరించారు.

# గ్రామానికి వైకుంఠ రథం బహుకరణ



**చురకలు విలేకరి,ధర్మపురి, అక్టోబర్ 22 :** ధర్మపురి మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం మాజీ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జువ్వాడి సూర్యారావు జ్ఞాపకార్థం రూ.3 లక్షల విలువగల వైకుంఠ రథాన్ని ఆయన కుటుంబ సభ్యులు గ్రామ పంచాయతి కీ బహుకరించారు.వీరిని గ్రామ ప్రజలు,నాయకులు అభినందించారు.

# చెస్‌లో ప్రతిభ చాటిన విద్యార్థి



**చురకలు విలేకరి,ధర్మపురి,అక్టోబర్ 22 :** ధర్మపురి పట్టణంలోని శ్రీవాణి విద్యాలయంలో 3వ తరగతి చదువుతున్న విద్యార్థి ఇమ్మడి సమర్థ్ అండర్-17 రాష్ట్ర స్థాయి చెస్ టోర్నమెంట్-2025 జగిత్యాలలో 3వ బహుమతి గెలుపొంది ప్రతిభ చాటాడు.3వ బహుమతి పొందిన సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గట్ల.శ్రీనివాస్ ప్రధానోపాధ్యాయులు సంగనభట్ల సంతోషి,డైరెక్టర్లు సంగనభట్ల దినేష్ ,తోట శంకర్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించి మరిన్ని బహుమతులు అందుకోవాలని ఆకాంక్షించారు.

# మున్నూరు కాపు సంఘ భవనాల నిర్మాణాల కోసం కృషి చేస్తా

**-రాష్ట్ర మున్నూరు కాపు పటేల్ సంఘం అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్**

**-వీర్నపల్లి ఎల్లారెడ్డిపేట గంభీరావుపేట మండలాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర మున్నూరు కాపు పటేల్ సంఘం అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 22 :** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో గ్రామాల్లో మున్నూరు కాపుసంఘ భవనాల నిర్మాణాల కోసం కృషి చేస్తానని రాష్ట్ర మున్నూరు కాపు పటేల్ సంఘం అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి ఎల్లారెడ్డిపేట గంభీరావుపేట మండలాలలో బుధవారం మున్నూరు కాపు పటేల్ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రాష్ట్ర మున్నూరు కాపు పటేల్ సంఘం అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ రాజన్న సిరిసిల్ల జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు బొప్ప దేవయ్య పటేల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కూరగాయల కొమురయ్య పటేల్ ప్రధాన కార్యదర్శి సోంశెట్టి శంకర్ మున్నూరు కాపు యువజన పటేల్ సంఘం అధ్యక్షులు ఎం కుమార్ పటేల్ జిల్లా మున్నూరు కాపు సంఘం మహిళా అధ్యక్షురాలు చందన పటేల్,రాష్ట్ర మున్నూరు కాపు పటేల్ సంఘం మహిళా అధ్యక్షురాలు బొమ్మ భాగ్యలక్ష్మి వెంకన్న పటేల్ ప్రధాన కార్యదర్శి వాణి పటేల్ జిల్లా ప్రచార కార్యదర్శి బండారి బాల్రెడ్డి పటేల్ కోశాధికారి తడకల దేవరాజు పటేల్,సంయుక్త కార్యదర్శి హరీష్ పటేల్ ఎల్లారెడ్డిపేట,వీర్నపల్లి గంభీరావు పేట మండలాల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు నంది కిషన్, మల్లేశం పటేల్,బిక్షపతి పటేల్‌తో కలిసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర మున్నూరు కాపు పటేల్ సంఘం అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ మాట్లాడుతూ వీర్నపల్లి మున్నూరు కాపు సంఘ అభివృద్ధికి ఐదు లక్షలు ప్రభుత్వం నుండి ఇప్పిస్తానని ప్రకటించారు.మున్నూరు కాపు సంఘ భవనాల నిర్మాణాలకు కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్, ప్రభుత్వ విప్పు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ద్వారా ఎమ్మెల్సీ ఎంపీల కోట క్రిందా కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా మంజూరికి కృషి చేస్తామన్నారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో మున్నూరుకాపు సంఘ భవనం నిర్మించుకున్న మండల కమిటీకి అదేవిధంగా నారాయణపురం గ్రామంలో మినీ కళ్యాణ మండపం నిర్మించుకున్న నారాయణపురం మున్నూరు కాపు సంఘాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.సంఘాల అభివృద్ధికి నిధులు జమ చేసుకోవడం మంచి పద్ధతిని ఆయన ప్రశంసించారు .జిల్లా అధ్యక్షులు బొప్ప దేవయ్య పటేల్ మాట్లాడుతూ 42 % రిజర్వేషన్లు సాధించుకునే అంతవరకు బిసి సంఘాలతో మున్నూరు కాపులు అందరూ కలిసి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు పార్లమెంటు శాసనసభ చట్టసభల్లో కూడా ఉద్యోగాల్లో కూడా 42 శాతం రిజర్వేషన్లు ప్రభుత్వం కల్పించాలని అందుకు చట్టాలను రూపొందించాలని ఆయన డిమాండ్ చేశారు. అగ్రవర్ణ కులాలకు చెందిన కొందరు బీసీ కులాల నుంచి మున్నూరు కాపులను వేరు చేయాలని కుట్రలు పన్నుతున్నారని బిసి సంఘాల తో కలిసి ఆ కుట్రలను తిప్పి కొట్టాలన్న అన్నారు.మున్నూరు కాపులకు అన్ని కులాలతో సత్సంబంధాలు కలిగి ఉన్నారని బలమున్నచోట్ల గెలుపు సాధించే చోట్ల మున్నూరు కాపులు స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో పోటీచేయాలని గెలుపొందాలని అందుకు జిల్లా మండల కమిటీలు సహకరిస్తాయని ఆయన గుర్తు చేశారు.వర్కింగ్ ప్రెసిడెంట్ కూరగాయల కొమురయ్య పటేల్ ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి శంకర్ పటేల్,మున్నూరు కాపు సంఘం జిల్లా మహిళా అధ్యక్షు రాలు చందన పటేల్ జిల్లా ప్రచార కార్యదర్శి బండారి బాల్ రెడ్డి పటేల్ మండల అధ్యక్షులు నందికిషన్ పటేల్ మల్లేశం పటేల్ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక సంఘం అధ్యక్షులు నామాల పోశెట్టి పటేల్,మండల ప్రధాన కార్యదర్శి మేగీ నరసయ్య పటేల్ జవాజి లింగం పటేల్,ఉపాధ్యక్షులు పంతం రామచంద్రంపటేల్ లక్ష్మణ్ పటేల్,శ్రీధర్ పటేల్ రవి పటేల్,తులసి పటేల్ పట్టణ అధ్యక్షులు వద్నాల నారాయణ పటేల్ ప్రధాన కార్యదర్శి వద్నాల ఆంజనేయులు పటేల్ మాజీ అధ్యక్షులు బాద రమేష్ పటేల్,చొక్కి కైలాసం పటేల్, ఆకుల దేవవ్వ పటేల్ ఆకుల దేవేందర్ పటేల్ వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు ప్రదానకార్యదర్శులు పాల్గొన్నారు.

# సహకార బ్యాంకు డిపాజిట్ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**-కేడీసిసి బ్యాంకు డీజిఎం బ్రహ్మానంద రావు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ అక్టోబర్ 22 :** సహకార బ్యాంకు డిపాజిట్ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కేడీసిసి బ్యాంకు డీజిఎం బ్రహ్మానంద రావు కోరారు.కేడీసిసి బ్యాంకు డీజిఎం బ్రహ్మానంద రావు,ఏజీఎంలు ఇంతియాజ్ ఆలీ,లోకే రాజశేఖర్, మేనేజర్ ఉదయశ్రీ, బ్యాంకు, సహకార సంఘం సిబ్బంది మంథని పట్టణంలో ఇంటింటా తిరుగుతూ కేడీసిసి డిపాజిట్ పథకాలపై అవగా హన కల్పిస్తూ డిపాజిట్‌లు సేకరించారు.ఈ సందర్భంగా కేడీసిసి బ్యాంకు డీజిఎం బ్రహ్మానంద రావు మాట్లాడుతూ సహకార బ్యాంకు చేసే డిపాజిట్ల పై ఖాతా దారులకు పూర్తి భద్రత ఉంటుందని తెలిపారు. ఇతర బ్యాంకులకంటే ఎక్కువగా సహకార బ్యాంకులో డిపాజిట్స్ పై అధిక వడ్డీ రేటు పొందవచ్చని తెలిపారు.333 రోజులకు గాను సాధారణ పౌరులకు వడ్డీ రేటు 8శాతం,సీనియర్,మహిళలకు అత్యధికంగా 8.50శాతం వడ్డీ రేటు ఉందని, దీనిని ప్రజలు, ఖాతాదారులు ఉపయోగించు కోవాలని కోరారు.అంతే గాకుండా బ్యాంక్ ద్వారా దీర్ఘకాలిక, గోల్డ్ లోన్స్, హౌజింగ్ లోన్స్, విదేశీ విద్యా ఋణాలు, మార్టిగేజ్ ఋణాలు, ఎస్ హెచ్ జి, జెఎల్ జి ఋణాలు, అలాగే ఇళ్ల రిపేరుకు, ఇంటిరియర్ డెకరేషన్ కు, పిఎంఇజిపి, ఎస్సీ, బీసీ కార్పొరేషన్ ఋణాలు సేరి కల్చర్, ఆయిల్ ఫాం తోటల పెంపకానికి ఋణాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. బ్యాంక్ ద్వారా ప్రధానమంత్రి జీవనజ్యోతి, సురక్ష బీమా పథకాలను ఖాతాదారులకు అందజేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో డిఈ లు సందెబోయిన శ్రీనివాస్, దిలీప్ కుమార్, అసిస్టెంట్ మేనేజర్లు మాచిడి శ్రీనివాస్, పోతరాజు సతీష్ కుమార్, బూడిద వసంత, కీర్తన, లాస్య, బ్యాంకు సిబ్బంది మహేందర్, అమరేందర్, మహేశ్వరి, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, దుబ్బాక సదాశివ్, నారమల్ల విద్యాసాగర్, బొద్దుల సమ్మయ్య, పైడాకుల రాకేష్, గుడెల్లి మధుమోహన్, మోతుకూరి శేఖర్, రాగం అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోండి : డా.శరణ్య యాదవ్

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ అక్టోబర్ 22 :** ఉచిత నాచురోపతి ఆయుర్వేద వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ మేకల శరణ్య మారుతి కోరారు. తేది.26-10-2025 ఆదివారం మరియు 27-10-2025 సోమవారం రోజు ప్రకృతి వైద్య నిపుణురాలు డాక్టర్ శరణ్య యాదవ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ సహకారంతో ఉచిత నాచురోపతి ఆయుర్వేద వైద్య శిబిరాన్ని సెంటినరీ కాలని మార్కెట్ రోడ్ లోని సింగరేణి సూపర్ బజార్ ఎదురుగా ఉన్న ప్రకృతి వైద్య మరియు ఆక్యుపంక్చర్ హెల్త్ కేర్ సెంటర్ నందు ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమంలో ప్రముఖ సాంప్రదాయ వైద్య నిపుణులు మరియు పెయిన్ మేనేజ్మెంట్ స్పెషలిస్ట్(థాయిలాండ్) డాక్టర్ శ్రీనివాస్ మరియు ప్రకృతి వైద్య ,ఆక్యుపంక్చర్ నిపుణురాలు డాక్టర్ శరణ్యయాదవ్‌చే వైద్యపరీక్షలు చేయడం జరుగుతుంది. ఇందులో ఉచిత వైద్య సేవలతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేయబడును.కీళ్లవాతం, మోకాళ్ళ నొప్పులు,వెన్ను పూసకు సంబంధించినటువంటి నొప్పులు,మెడ నొప్పి,నడుం నొప్పి,భుజంనొప్పి మరియు సయటిక మొదలగు దీర్ఘకాలిక నొప్పులతో బాధపడేవారు ఈ అవకాశాన్ని వినియోగించు కోగలరు.ఈ కార్యక్రమంలో మొదటి రోజు 50మందికి, రెండవ రోజు 50మందికి వైద్య పరీక్షలు చేయ డం జరుగుతుంది కాబట్టి ఇట్టి అవకాశం కేవలం మొదటి వంద మందికి రిజిస్ట్రే షన్ చేసుకున్న వారికి మాత్రమే వర్తించును.మీయొక్క వివరాలను తేది.24.10.2025లోపు రిజిస్ట్రేషన్ చేసుకొని ఉచిత కన్సల్టేషన్ టోకెన్ పొందగలరు.మరిన్ని వివరాలకు లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ అధ్యక్షులు మేకల మారుతి 9014255745 ,9100515138 లను సంప్రదించాలని తెలిపారు.

## హుజురాబాద్..

# మునిసి"పాలన" భేష్



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ అక్టోబర్ 22 :** హుజురాబాద్ మునిసి"పాలన" భేష్ అనే అభిప్రాయం పట్టణ ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. జనవరి 26 తో పాలకమండలి (కౌన్సిల్) పదవీకాలం ముగిసింది. నాటి నుండి అధికారులే పాలన కొనసాగిస్తున్నారు. ఫిబ్రవరి లో మునిసిపల్ కమిషనర్ గా కే సమ్మయ్య బాధ్యతలు స్వీకరించారు. ఆయన విధుల్లో చేరిన నాటి నుండి మనిషి పాలనను గాడిలో పెట్టారు. బకాయిల వసూళ్లలో స్థానిక మునిసిపాలిటీని టాప్ గా నిలిపారు. అన్ని వాటిల్లో ప్రతినిత్యం తిరుగుతూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారు. గతంలోనే ప్రధాన రహదారుల్లో డివైడర్లపై ఏపుగా పెరిగి ఇబ్బందికరంగా మారిన చెట్లను కట్ చేయించారు. మరోసారి డివైడర్లపై ఎర్ర మట్టి పోయించి మొక్కలు నాటే ప్రయత్నం చేస్తున్నారు. గతంలో మాదిరిగానే ఈసారి కూడా పన్నుల వసూళ్లలో హుజురాబాద్ ను రాష్ట్రంలోనే టాప్ గా నిలిపే ప్రయత్నం చేస్తున్నారు. ప్రతిరోజు అన్ని మునిసిపల్ కార్యాలయ పరిధిలో అన్ని శాఖల పనితీరును పర్యవేక్షిస్తూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారు. సద్దుల బతుకమ్మ, దసరా, దీపావళి, వినాయక నిమజ్జన ఉత్సవాలను విజయవంత చేసేందుకు కమిషనర్ సమ్మయ్య కృషి చేశారు. అలాగే 100 రోజుల కార్యక్రమాన్ని కూడా అన్ని వార్డుల్లో విజయవంతం చేశారు. ప్రతిరోజు పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలు తదితర మౌలిక అవసరాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ తన దృష్టికి వచ్చిన సమస్యలను ఆయన పరిష్కరిస్తున్నారు. ఆయన బాధ్యతలు స్వీకరించి 9 నెలలు పూర్తవుతోంది. తన పాలనలో వృధా ఖర్చులను కూడా ఆయన అరికట్టారు. ఆర్థిక క్రమశిక్షణను పాటిస్తున్నారు. తను బాధ్యతలు స్వీకరించడానికి ముందున్న మునిసిపల్ ఖర్చులను, ప్రస్తుత జరుగుతున్న ఖర్చులను పరిశీలిస్తే ఇది గమనించవచ్చుననే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అలాగే అవినీతికి దూరంగా పారదర్శక పాలనకు కృషి చేస్తున్నారు. ఇటీవల అధిక వర్షాలతో ఆయా కాలనీలో వర్షపు నీరు చేరిన సందర్భాల్లో కమిషనర్ సమ్మయ్య క్రియాశీల పాత్ర పోషించి బాధితులకు మద్దతునిచ్చే ప్రయత్నం చేశారు. వరద సహాయక చర్యలకు మునిసిపల్ కొనుగోలు చేసిన జెసిబి (పొక్లెయిన్) ఎంతగానో ఉపయోగపడింది. అలాగే మునిసిపాలిటీకి గతంలో వాహనాల కొరత ఉండేది కమిషనర్ చొరవ తీసుకొని కొత్త వాహనాల కొనుగోలు చేశారు. మున్సిపల్ కార్యవర్గం లేనప్పటికీ.. ఆయన క్రియాశీల పాత్ర పోషిస్తూ ఒకవైపు కార్యాలయ పాలనతో పాటు, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ.. మరోవైపు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కూడా అమలు చేసేందుకు కృషి చేస్తున్నారు. తాజాగా మార్చి 31 కి ముందే పన్నుల వసూళ్లను వేగవంతం చేసి మరోసారి రాష్ట్రంలో టాప్ గా హుజురాబాద్ మున్సిపాలిటీని నిలిపేందుకు ఆయన కృషి చేస్తున్నారు. తన విధులతో పాటు సామాజిక కార్యక్రమాలను కూడా ఆయన నిర్వహిస్తున్నారు. ఇటీవల పాఠశాలల్లో సిపిఆర్ పై అవగాహన విద్యార్థులకు నిర్వహించారు. వేసవిలో విద్యార్థులకు ఉచిత క్రీడా శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. అంబేద్కర్, పూలే జయంతి వంటి సామాజిక కార్యక్రమాలను ప్రత్యేక శ్రద్ధతో నిర్వహిస్తున్నారు. రక్తదాన శిబిరాలను నిర్వహించారు. మున్సిపాలిటీ ఆవరణను తీర్చిదిద్దారు. సీసీ కెమెరాల ల ద్వారా సిబ్బంది సమయ పాలనను పర్యవేక్షిస్తూ.. వారి పనితీరును మెరుగుపరిచారు. తర్వాత కి వచ్చే ఫైళ్లను పెండింగ్లో లేకుండా చూస్తున్నారు. గత తొమ్మిది నెలల మునిసి"పాలన" ను అన్ని వర్గాల ప్రజలు అభినందిస్తున్నారు.